

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,21 డిశంబర్ 2025

8 పేజీలు


## 'అమరజీవి జలధార'తో ప్రజల దాహార్తికి

# శాశ్వత పరిష్కారం





### ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

-గీత దాటితే గీతలు మాయం..
రౌడీ రాజకీయాలకు యోగి ట్రీట్మెంట్ తప్పదు
-అమర జీవికి నిరాజనం.. అభివృద్ధికి పవన్ కళ్యాణ్ ప్రాణం

**నిడదవోలు/పెరవలి,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రజల తాగునీటి కష్టాలను తీర్చడమేలక్ష్యంగా కూటమిప్రభుత్వం భారీ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిందని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. తూర్పుగోదావరి జిల్లా పెరవలిలో 7,910 కోట్లతో చేపట్టిన 'అమరజీవి జలధార' వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే 35 ఏళ్లలో1.21కోట్లమందికి స్వచ్ఛమైన నీరు అందించాలన్నదే తమ సంకల్పమని ప్రకటించారు. 2027 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని,తీరప్రాంతమత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ నిధులను వినియోగించడంలో విఫలమైతే, తాము ఢిల్లీ వెళ్లి కేంద్రంతో మాట్లాడి ఆనిధులను మళ్లీ సాధించుకొచ్చామని ఆయన గుర్తుచేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదనికాంట్రాక్టర్లను హెచ్చరించారు. అభివృద్ధిని అడ్డుకుంటూ అధికారులను, కాంట్రాక్టర్లను బెదిరిస్తున్న వైసీపీ నాయకులకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. "మేము అధికారంలోకి వస్తాం.. మీ అంతు చూస్తాం అని బెదిరిస్తున్న వారికి యూపీ

- తరువాయి 2లో..

# ప్రజా హృదయ విజేత



## సేవాపథంలో వాసంశెట్టి సత్యం అన్న



- సేవలో సత్యం అన్న... నమ్మకానికి నిలువుటద్దం!
- అండగా నిలిచే 'అభయహస్తం' వాసంశెట్టి సత్యం అన్న సేవా యజ్ఞం

బీసీల గళం.. పేదల బలం.. ఆయనే మన సత్యం అన్న - సత్యం అన్న బాట నిరంతరం జనం హితం

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

ఒక వ్యక్తి ప్రస్థానం పదవులతో ముగిసిపోదు.. కానీ ఆ వ్యక్తి చేసే సేవ మాత్రం తరతరాల వరకు గుర్తుండిపోతుంది. మాజీ ప్రజాప్రతినిధిగా, మంత్రి సుభాష్‌కి ఆదర్శప్రాయుడైన తండ్రిగా, అంతకుమించి వాసంశెట్టి సత్యం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌గా ఆయన సాగిస్తున్న ప్రయాణం నేడు వేలాది మందికి ఆశాదీపంగా మారింది.

అధికారం అంటే హోదా కాదు.. బాధ్యత అని నిరూపించిన నేత. రాజకీయాల్లో ఎందరో వస్తుంటారు, వెళ్తుంటారు. కానీ, కొందరు మాత్రమే ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేస్తారు. వాసంశెట్టి సత్యం అన్న ఆ కోవకే చెందుతారు.మాజీ ప్రజాప్రతినిధిగా ఆయనకు ఉన్న అనుభవం, నేడు ఆయన కుమారుడు మంత్రి సుభాష్‌కి దిశానిర్దేశం చేస్తూనే,మరోవైపునిరంతరప్రజాసేవలో ఆయనను నిమగ్నం చేస్తోంది.

**వాసంశెట్టి సత్యం చారిటబుల్ ట్రస్ట్ఒక భరోసా కేంద్రం.**

కేవలం మాటలతో కాకుండా, చేతలతో సాయం చేయాలనే లక్ష్యంతో ప్రారంభమైన 'వాసంశెట్టి సత్యంచారిటబుల్



- తరువాయి 2లో..

# ప్రజా హృదయ విజేత
# సేవా పథంలో వాసంశెట్టి సత్యం అన్న











**మొదటిపేజి తరువాయి**

ట్రస్ట్' నేడు ఒక ఆపద్బాంధవిలా మారింది.
మహిళా సాధికారత మహిళలకు ఆర్థిక చేయూతనిస్తూ, వారిని స్వయం సమృద్ధి దిశగా నడిపించడంలో సత్యం అన్న ముందున్నారు.

**బిసిలఆశాజ్యోతి:**వెనుకబడిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా,వారి సమస్యలను పరిష్కరించడంలోనూ, వారికి ఆర్థిక భరోసా కల్పించడం లోనూ ఆయన చేస్తున్న కృషి అమోఘం.**కార్యకర్తలకు అండ:**తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు "నేనున్నాననే" ధైర్యాన్ని ఇస్తూ, ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం ఆయన గొప్ప సంస్కారానికి నిదర్శనం.

**ఉద్యోగుల పక్షపాతి – ప్రజల మనిషి..** ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, వారికి ఏ కష్టం వచ్చినా పెద్దన్నలా నిలబడటం సత్యం అన్న ప్రత్యేకత. రాజకీయాలకు అతీతంగా, మానవత్వమే పరమావధిగా సాగుతున్న ఆయన ప్రయాణం నేటి తరానికి స్ఫూర్తిదాయకం. "ప్రజల కళ్లలో ఆనందం చూడటమే నిజమైన విజయం. సత్యం అన్న అందిస్తున్న ఈ సేవా ఫలాలు రేపటి సమాజానికి బంగారు బాటలు వేస్తున్నాయి."

**ముగింపు:**వాసంశెట్టి సత్యం అన్న కేవలం ఒక వ్యక్తి కాదు.. ఒక వ్యవస్థ. కులమతాలకు అతీతంగా, ఆర్తులందరికీ అండగా నిలుస్తున్న ఆయన కీర్తి ప్రతిష్టలు మరిన్నిశిఖరాలను అధిరోహించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఆయన నేతృత్వంలో ఈసేవాయజ్ఞం ఇలాగే కొనసాగాలని కోరుకుందాం.



## శానిటరీ ఇన్స్పెక్టర్‌పై పిర్యాదు

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని శానిటేషన్ కార్మికులు శనివారం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పకు ఫిర్యాదు చేశారు. తమను తీవ్ర దుర్భష లాడటమే కాకుండా తాము పని చేసే ప్రదేశాలను సైతం ఇష్టానుసారం మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై రాజప్ప స్పందించి మున్సిపల్‌కమీషనర్ శ్రీ విద్యను పిలిచి శానిటేషన్ కార్మికులు సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

# పోలీస్ కొలువుకు వేళాయే..
# శిక్షణకు సిద్ధమైన కాకినాడ యువకిరణాలు





**–ప్రజల మెచ్చేలా పోలీస్ శాఖ**

**–శిక్షణ విజయవంతంగా పూర్తి చేయండి**

**: ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్**

**ఉమ్మడిగోదావరి జిల్లాలో సూర్యబ్యూరో :** రక్షణ కవచం తొడిగేందుకు, సమాజ సేవలో భాగస్వాములయ్యేందుకు కాకినాడ జిల్లా యువత సిద్ధమైంది.జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ సమర్థవంతమైన పర్యవేక్షణలో, ఎంపికైన నూతన పోలీస్ అభ్యర్థులు( ఎస్ సి టిపిసిఎస్) తమ శిక్షణ కోసం ముందడుగు వేస్తున్నారు. వచ్చే సోమవారం డిసెంబర్ 22 నుండి ప్రారంభం కానున్న సివిల్ పోలీస్ శిక్షణ నిమిత్తం, జిల్లా నుండి ఎంపికైన అభ్యర్థులను అత్యంత క్రమశిక్షణతో కూడిన ఏర్పాట్ల మధ్య శిక్షణ కేంద్రాలకు పంపుతున్నారు.శిక్షణ వివరాలు ఇలా వున్నాయి. పోలీస్ శాఖలో అత్యంత కీలకమైన ఈ శిక్షణ కోసం జిల్లా నుండి మొత్తం 275 మంది అభ్యర్థులు బయలుదేరుతున్నారు. అందులో ఒంగోలు పీటీసీ కి 193 మంది పురుష అభ్యర్థులను పంపారు. విజయనగరం పీటీసీకి 82 మంది మహిళా అభ్యర్థులను పంపారు. ఈ ఏర్పాట్లను అట్టహాసంగా నిర్వహించారు. అభ్యర్థుల ప్రయాణం సాఫీగా సాగేలా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ యంత్రాంగం 6 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది.అభ్యర్థుల భద్రత, రవాణా, ఇతర పరిపాలనా పరమైన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు. "పోలీస్ వృత్తి అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, అది ప్రజలకు సేవ చేసే ఒక గొప్ప బాధ్యత. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకుని, ప్రజా రక్షణలో భాగస్వాములు కావాలి." జి. బిందు మాధవ్ ఐపీఎస్ హితవు పలికారు.

**ప్రజలు మెచ్చే పోలీస్ శాఖ–**యువతను బాధ్యతాయుతమైన పౌరులుగా మార్చడంలోనే కాకుండా, వారికి సరైన మార్గదర్శకత్వం అందిస్తూ శిక్షణ కేంద్రాలకు పంపడంలో జిల్లా పోలీస్ శాఖ చూపిస్తున్న చొరవ అభినందనీయం. మహిళా అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలో శిక్షణకు వెళ్తుండటం జిల్లాలో మారుతున్న సామాజిక చైతన్యానికి నిదర్శనం. కాకినాడ జిల్లా పోలీస్ శాఖ చేస్తున్న ఈ కృషి పట్ల ప్రజలు మరియు అభ్యర్థుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 'అమరజీవి జలధార'తో
## ప్రజల దాహార్తికి శాశ్వత పరిష్కారం

**మొదటిపేజి తరువాయి**

సీఎం యోగి ఆదిత్యనాథ్ స్టైల్ ట్రీట్మెంట్ మాత్రమే సరైన సమాధానం" అని ఆయన ధ్వజమెత్తారు. రాజకీయాల్లో విమర్శలు సహజమని, కానీ వ్యక్తిగత దూషణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పిఠాపురంలో చిన్నారుల మధ్య కులచిచ్చు పెట్టేలా దిగజారి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. "రాష్ట్ర భవిష్యత్తు కోసం నేను తగ్గబట్టే.. ఈ రోజు పల్లె పండుగ ద్వారా వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, మినీ గోకులాలు నిర్మించగలిగాం. నేను తగ్గి రాష్ట్రాన్ని పెంచాను" అని తన నిబద్ధతను చాటుకున్నారు. కిరాయి రౌడీలకు, విద్వేష రాజకీయాలకు తమ ప్రభుత్వంలో తావులేదని ఆయన కుండబద్దలు కొట్టారు. తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు పేరు మీద 'అమరజీవి జలధార'ను ప్రారంభించడం ద్వారా పవన్ కళ్యాణ్ తన ప్రత్యేకతను చాటుకున్నారు. కేవలం మాటలు కాకుండా, చేతల్లో అభివృద్ధిని చూపిస్తున్న ఆయన శైలి ప్రజలను ఆకట్టుకుంటోంది. భూగర్భ జలాలు కలుషితమై మంచినీటి కోసం సామాన్యులు డబ్బులు ఖర్చు చేస్తున్న దౌర్భాగ్య స్థితిని రూపుమాపేందుకు ఆయన నడుం బిగించారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు అపార అనుభవాన్ని జోడించి ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. స్వార్థ రాజకీయాల కోసం త్యాగం చేస్తూ, రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలన్న ఆయన తపన నేటి సభలో స్పష్టంగా కనిపించింది. తన సంయమనాన్ని బలహీనతగా భావిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన చేసిన హెచ్చరిక రౌడీ రాజకీయాలకు ముగింపు పలికేలా ఉంది. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి భూపతి శ్రీనివాస వర్మ, మంత్రి పార్థసారథి, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నిడదవోలు టిడిపి ఇన్చార్జి బూరుగుపల్లి శేషారావు, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, హరి ప్రసాద్, తణుకు ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, అయితాబత్తుల ఆనంద్ రావు, బత్తుల బలరామ కృష్ణ, నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్, జోగేశ్వర రావు, పులపర్తి ఆంజనేయులు, ధర్మరాజు, బండారు సత్యానందం, చిర్రి బాలరాజు, పంతం నానాజీ, ముప్పిడి వెంకటేశ్వరరావు, వరపుల సత్యప్రభ, చింతమనేని ప్రభాకర్, పితాని సత్యనారాయణ, నిడదవోలు టిడిపి ఇన్చార్జ్, స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ శశి భూషణ్, కమిషనర్ కృష్ణ తేజ, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి, తూర్పుగోదావరి ఇంచార్జి కలెక్టర్, జేసీ మేఘాస్వరూప్, ఎస్పీ నరసింహ కిషోర్, ఆర్డీవో రాణి సుస్మిత, జల్ జీవన్ మిషన్ అధికారులు, వివిధ కార్పొరేషన్‌ల డైరెక్టర్‌లు, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## సీపోర్ట్ క్షేత్రస్థాయి పర్యటనలో హార్వెస్ట్ విద్యార్థులు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం స్థానిక హార్వెస్ట్ ది కాన్సెప్ట్ స్కూల్ లో 6 నుండి 9 తరగతి విద్యార్థులను శుక్రవారం కాకినాడ సి పోర్టు క్షేత్ర పర్యటనకు తీసుకుని వెళ్ళినట్టు కరస్పాండెంట్లు సత్యానంద రెడ్డి, సత్య మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫీల్డ్ ట్రిప్పులో వివిధ రకాలైన యంత్రాలు వాటి పనితీరు, ఓడల ద్వారా జరిగే వివిధ రకాలైన వస్తువులు, ఎరువులు, ముడుసరుకలు, ఎగుమతులు, దిగుమతులు కోసం సీ పోర్ట్ చరిత్ర మొదలైన అంశాలను స్వయంగా పరిశీలించి అవగాహన చేసుకున్నారన్నారు. అనంతరం కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఎయిర్పోర్ట్ మ్యూజియం ను సందర్శించారన్నారు. ఈ క్షేత్ర పర్యటన విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనీల్ రవీంద్ర, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఎన్నికల్లో 'చందు' ఘన విజయం

– ఉత్కంఠభరిత పోరులో ఆరు ఓట్ల మెజారిటీతో గెలుపు
– అందరినీ కలుపుకుని క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తా : జోగా చంద్రరావు



**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** కాకినాడ నగరంలోని ప్రముఖ సామాజిక సేవా సంస్థ రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్ష ఎన్నికలు అత్యంత ఉత్కంఠభరిత వాతావరణంలో జరిగాయి. అంతర్జాతీయ రోటరీ నిబంధనల ప్రకారం 2027–28 సంవత్సరానికి గాను జరిగిన ఈ ఎన్నికల్లో ప్రముఖ న్యాయవాది జోగా చంద్రరావు (చందు) క్లబ్ 'ప్రెసిడెంట్ నామినీ'గా ఘన విజయం సాధించారు. హోరాహోరీగా సాగిన పోలింగ్‌నిక్లబ్ అధ్యక్షుడు డాక్టర్ గోపీనాథ్ స్వీయ పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా జరిగిన ఈ ఎన్నికల ప్రక్రియ సభ్యుల్లో విపరీతమైన ఆసక్తిని రేకెత్తించింది. ప్రధాన ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన న్యాయవాది జీవీ కృష్ణ ప్రకాష్, కంబాల శ్రీధర్‌లు ఎన్నికల ఫలితాలను వెల్లడించారు.

ఎన్నికల గణాంకాలు ఒక నజర్ :

మొత్తం ఓట్లు: 122. పోలైన ఓట్లు : 106. చెల్లని ఓట్లు: 02. జోగా చంద్రరావు (చందు)కు వచ్చిన ఓట్లు : 55. సత్తి రవి రెడ్డికి వచ్చిన ఓట్లు : 49. మెజారిటీ: 06 ఓట్లు.

స్నేహపూర్వక వాతావరణంలో అభినందనల జల్లు : గెలుపు అనంతరం చందును రవికృష్ణ, డాక్టర్ సతీష్ ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ ఈ విజయం తన బాధ్యతను మరింత పెంచిందని, క్లబ్ సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని ఆకాంక్షించారు. తన ప్రత్యర్థి సత్తి రవిరెడ్డి సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుంటానని ఆయన వినమ్రంగా ప్రకటించడం అందరినీ ఆకట్టుకుంది.నిఓటమిని క్రీడాస్ఫూర్తితో స్వీకరించిన సత్తి రవిరెడ్డి, చందును కరచాలనం చేసి, శాలువాతో సత్కరించి తన స్నేహహస్తాన్ని చాటారు. క్లబ్ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రోటరీ ప్రముఖులు పి.డి.జి.ఎస్.వి.ఎస్. రావు, కోశాధికారి ఉదయ్ చక్రవర్తి, డాక్టర్ ఎం. రవి కుమార్, డి.ఎ.ఎన్. ప్రసాద్ వర్మ, బదిరెడ్డి వెంకన్న, చిరంజీవి రెడ్డి, చోటిశెట్టి పద్దరాజు, జీకే శ్రీనివాస్, చెలికాను సూర్యారావు, దుర్గాప్రసాద్, డాక్టర్ జి.ఎస్.మూర్తి, తాళ్లూరి శ్రీనివాసరాజు, లంక సాయిబాబు, నల్లమిల్లి మాచారెడ్డి, పరశురాం, టేకుమూడి సూర్యనారాయణ, కసిరెడ్డి నరసింహారావు, ఉదయభాను, దాసరి సాయి కృష్ణ, డాక్టర్ కేశవ ప్రసాద్, కొంగర వెంకటేశ్వరరావు, మమతా శ్రీనివాస్, పేపకాయల రామకృష్ణ, సాంబమూర్తి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమ ముగింపులో మాజేటి పవన్ వందన సమర్పణ చేశారు.

# 'బివిసి'లో రక్తదాన శిబిరం




**అల్లవరం, మేజర్ న్యూస్ :** స్థానిక బివిసి ఇంజనీరింగ్ కళాశాల ఇండోర్ స్టేడియంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించబడింది. కళాశాల చైర్పర్సన్ బోనం కనకదుర్గ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 85 యూనిట్ల రక్తాన్ని కళాశాల బీటెక్ విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ శిబిరం కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్, ఉన్నత భారత అభియాన్, యూత్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు అమలాపురం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్పర్సన్ బోనం కనకదుర్గ, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.మహేశ్వర్, వైస్ ప్రిన్సిపాల్ ఏ.ప్రవీణ్, కళాశాల కార్య నిర్వహణ అధికారి ఎ.వై.ఆర్.వి.ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.టి.నాయుడు, రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ జే.ఆంజనేయులు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఆపరేషన్ మేనేజర్ పి.శివరామ్, వివిధ శాఖాధిపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన నిర్వాహకులను, రక్తదాతలను, సేవా సంస్థలను కళా శాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బోనం కనకయ్య అభినంది ంచారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థినీ విద్యార్థులకు పండ్లు, ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు.

# శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు



– వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ

**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యని ర్వాహాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,40,560/–, అన్నదాన విరాళాల ద్వారా రూ.58,652/–లు, కేశఖండన ద్వారా రూ.3,080/–, తులాభారం ద్వారా రూ.100/– లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.16,860/– మొత్తం రూ.2,19,252/–లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు.

వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ మొయిళ్ళ సంధ్య కృష్ణమూర్తి, ధర్మకర్త మండలి సభ్యులు, వేదపండితులు పెద్దింటి నారాయణా చార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గోవింద నామ స్మరణతో మార్మోగిన వెంకన్న ఆలయం





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా,కోరిన కోర్కెలు తీర్చేదైవంగా విరాజిల్లు తున్న శ్రీదేవి భూదేవి సమేత వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయం శనివారం భక్తుల గోవింద నామ స్మరణతో మార్మోగింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకు న్నారు. స్వామివారికి సుప్ర భాత సేవ, నీరాజనం మంత్రపుష్పం, పుణ్యావచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీప్రత్యేకబస్సులు నడిపిం ది. శనివారం స్వామివారి ఆదాయం రూ.54 లక్షలు సమకూరింది. ఆలయంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# హెల్మెట్‌తో ప్రయాణం సురక్షితం - ఎస్ఐ ఎస్.రాము

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం ఎంతో సురక్షితమని ఆత్రేయపురం ఎస్సై ఎస్.రాము అన్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, కొత్తపేట డివిజనల్ ఎస్పి సుంకర మురళీమోహన్, రావులపాలెం సీఐ సిహెచ్ విద్యాసాగర్ ఆదేశాల మేరకు శనివారం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో ప్రయాణికులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనచోదకులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. దేశంలో జరుగుతున్న రోజువారి మరణాల్లో అధిక శాతం రోడ్డు ప్రమాదాల్లోనే జరుగుతున్నాయని అన్నారు. రోడ్డు ప్రమాదాల బారినపడి కుటుంబ యజమానులు మృత్యువాత పడుతుండడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని దీనిని ప్రతి ఒక్కరు అర్థం చేసుకోని రోడ్డు భద్రత



నియమాలు పాటించాలని అన్నారు. ప్రతి శనివారం వాడపల్లి దర్శనానికి వచ్చే భక్తులు ప్రమాదాల బారిన పడకుండా హెల్మెట్ ధరించి ప్రయాణించడం ఎంతో సురక్షితమని వివరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# జర్నలిస్టులకు నైతిక విలువలు, నిజనిర్ధారణ అవసరం

- ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియాదే కీలక పాత్ర
- జర్నలిస్టుల శిక్షణా తరగతుల సమావేశంలో మంత్రి సుభాష్



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియాదే కీలకపాత్ర అని, ప్రభుత్వం తీసుకునే విధానపర నిర్ణయాలను మీడియా సరైన అవగాహనతో ప్రజలకు చేరవేయాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం వివిఎస్.ఎం. ఇంజనీరింగ్ కళాశాలలో ఆడిటోరియం సి.ఆర్. మీడియా అకాడమీ – సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమైన జిల్లా గ్రామీణ విలేఖరుల పునశ్చరణ తరగతుల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్మికుల పని వేళలపై తీసుకున్న నిర్ణయాలు వారి సంక్షేమానికి దోహదపడతాయని మంత్రి వ్యాఖ్యానించారు. కార్మికుల పని వేళలు వారికి కుటుంబంతో గడిపే సమయాన్ని, అధిక వేతనాన్ని అందుబాటులోకి తెస్తాయన్నారు. జర్నలిస్టులు కూడ కార్మికులే అని మంత్రి పేర్కొన్నారు. అయితే, వీరు అన్ని పరిస్థితుల్లోను పనిచేయడానికి సిద్ధపడే ప్రత్యేక కార్మికులని మంత్రి అన్నారు. అవినీతిని వెలుగులోకి తెచ్చే క్రమంలో పాత్రికేయులు పలురకాల సమస్యలను ఎదుర్కొంటున్నారని మంత్రి అభిప్రాయపడ్డారు. వ్యక్తిగతంగా తనపై వచ్చే వార్తలు తమ పరిస్థితులు, అభిప్రాయాలు చక్కదిద్దుకునేందుకు ఒక మార్గంగా భావిస్తామని ఆయన చెప్పారు. ఆర్.డి.ఓ డి.అఖిల మాట్లాడుతూ వివిధ అంశాలపై పత్రికా కథనాలు ద్వారా తాము పరిజ్ఞానాన్ని పెంచుకోగలిగామని అన్నారు. విలేకరులకు పునశ్చరణ తరగతులు నిర్వహించడం మంచి కార్యక్రమం అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ మాట్లాడుతూ సాధారణ పౌరులకు సమానంగానే పాత్రికేయులకు "స్వేచ్ఛ" వుంటుందని గమనించాలని సూచించారు. ప్రజల హక్కులను కాపాడే రీతిలో పాత్రికేయులు తమ భావప్రకటన స్వేచ్ఛను వినియోగించాలని అన్నారు. జర్నలిస్టుల తమ జీవితాంతం కొత్తవిషయాలు నేర్చుకుంటూనే వుండాలని సూచించారు. రాసే అంశం పై అవగాహన తోపాటు క్లుప్తంగా రాయడం అలవర్చుకోవాలి అన్నారు. "చందమామ" మాస పత్రికలో కథలను క్లుప్తీకరణకు మంచి ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు.

"సత్యం ఫౌండేషన్" అధ్యక్షులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిరంతర విద్యార్థి గా అధ్యయనం చేస్తూండాలన్నారు. విలేఖరులు చేసే విమర్శలను ప్రతి ఒక్కరు పాజిటివ్ గా తీసుకోవాలని ఆయన సూచించారు.జర్నలిస్టుల యూనియన్ నాయకులు స్వాతి ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టులకు పునశ్చరణ తరగతులు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. ఇందుకు సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఛైర్మన్‌ను సత్కరించారు.

తొలిరోజు పునశ్చరణ తరగతుల్లో సీనియర్ జర్నలిస్టులు పెద్దాడ నవీన్ "సంక్షోభం నుంచి స్వావలంబన వైపు" అంశంపై, డి.సోమసుందర్ "గ్రామీణ వార్తలు– కథనాలు" అంశం పై, విజయకుమార్ కుర్రా " కృత్రిమ మేధ" అంశంపై పునశ్చరణ తరగతులు నిర్వహించారు. అనంతరం మంత్రి సుభాష్‌ను పాత్రికేయులు ఘనంగా సన్మానించారు.

# విద్యార్థుల్లో పరిశుభ్రత పెంపొందించడం కోసమే ముస్తాబు ప్రోగ్రామ్

- ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యాసంస్థల్లో ముస్తాబు పేరిట ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసిందని, విద్యార్థుల్లో పాఠశాల స్థాయి నుండి వ్యక్తిగత పరిశుభ్రత మంచి ఆరోగ్య అలవాట్లు కోసం ముస్తాబు అనే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసిందని తెలిపారు.ప్రతి స్కూల్‌లో అద్దం దువ్వెన పౌడర్, నెయిల్ కట్టర్‌లను ప్రత్యేక కార్నర్‌లలో ఏర్పాటు చేయడం ద్వారా వారికి మంచి అలవాట్లు పెంపొందించే వీలుంటుందని ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప పేర్కొన్నారు.శనివారం ఉదయం స్థానిక పి ఎం శ్రీ మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామపురంలో హెచ్ ఎం తోటకూర సాయిరామకృష్ణ ఆధ్వర్యంలో ముస్తాబు కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప పాల్గొని ప్రారంభించారు. తమ కూటమి ప్రభుత్వం ప్రతి వ్యక్తి ప్రగతికి ప్రత్యేక దృష్టితో కొత్త పథకాల అమలు చేస్తుందని పేర్కొన్నారు. స్కూల్‌లో జరుగుతున్న నో బ్యాగ్ డే, కంప్యూటర్ ల్యాబ్ ,కంప్యూటర్ విద్య,100 రోజుల ప్రత్యేక ప్రణాళిక గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏంయి ఓ వై శివరామకృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ ఏ.శ్రీ విద్య ,స్థానిక కౌన్సిలర్ బలుసు శ్రీనివాసు , నాయకులు కంటే బాబు, బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, గోలి వెంకట అప్పారావు చౌదరి, సర్కిల్ ఇన్స్పెక్టర్ భగవాన్ ,హెచ్ ఎం తోటకూర సాయిరామకృష్ణ, విజయలక్ష్మిటీచర్లు ఎన్ హరనాథ్,కే జి భవాని ,పద్మావతి,నిర్మల,బ్రహ్మానందం,కంప్యూటర్ ఫ్యాకల్టీ జ్యోతి ,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# హెల్మెట్ వినియోగంపై అవగాహన



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహనాలు నడిపేవారు భద్రతను దృష్టిలో పెట్టుకొని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రావులపాలెం రూరల్ సి.ఐ సి.హెచ్ విద్యాసాగర్ సూచించారు. శనివారం కొత్తపేటలో ఎస్సై జి.సురేంద్రతో కలిసి సిఐ విద్యాసాగర్ వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల్లో 70 శాతం మోటార్ సైకిళ్ళ ప్రమాదాలే ఉంటున్నాయని చెప్పారు.మద్యం సేవించి వాహనాలు నడపడం,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, హెల్మెట్ ధరించకపోవడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్ ఆదేశాల మేరకు వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడితే రూ.1000 ఫైన్ కట్టాల్సి ఉంటుందన్నారు. రూ.500 నుంచి రూ.1000లో నాణ్యత కలిగిన హెల్మెట్ కొనుగోలు చేసి వినియోగిస్తే భద్రతతో పాటు ఫైన్ కట్టే అవసరం ఉండదని హితవు పలికారు. ఇకపై హెల్మెట్ ధరించకపోతే అక్కడికక్కడే హెల్మెట్ కొనుగోలు చేయించేలా ఏర్పాట్లు చేస్తున్నామని హెల్మెట్ వినియోగంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.

# జగ్గంపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పెద్దాపురం డిఎస్పీ శ్రీహరి రాజు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం జగ్గంపేట పోలీస్ స్టేషన్‌ను పెద్దాపురం సబ్ డివిజన్ డిఎస్పీ డి. శ్రీహరి రాజు సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, లాకప్‌లు, కేస్ డైరీలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.

స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించిన డిఎస్పీ, రికార్డుల నిర్వహణ మరియు సాంకేతిక వనరుల వినియోగంపై సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసులు విధి నిర్వహణలో క్రమశిక్షణతో పాటు పారదర్శకతను పాటించాలని, ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలను కలిగి ఉండాలని సూచించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలన్నారు.

కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జగ్గంపేట పోలీస్ స్టేషన్ పరిధిని నేర రహిత ప్రాంతంగా మార్చేందుకు కృషి చేయాలని డిఎస్పీ పిలుపునిచ్చారు. గ్రామాల్లో పర్యటిస్తూ సైబర్ నేరాలు, మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని, ఎన్‌ఫోర్స్‌మెంట్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రాపర్టీ కేసుల్లో రికవరీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ ద్వారా ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.ఆర్.కె. శ్రీనివాస్, ఎస్సై రఘునాథరావు మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతే "ముస్తాబు" లక్ష్యం



**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులకు ఇంటికి దూరంగా ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న ప్రతి ఒక్క విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత లక్ష్యంగా ప్రభుత్వం ముస్తాబు కార్యక్రమాన్ని రూపొందించిందని అడ్డతీగల మండల విద్యాశాఖ అధికారి 2 పి శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన అడ్డతీగల లోని ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత కలిగి ఉండాలని తద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందవచ్చని సూచించారు. అందులో భాగంగా విద్యార్థులకు అద్దం, దువ్వెన, సబ్బు, రుమాళ్లు, బకెట్ మొదలైన వస్తువులను ముస్తాబు కోసం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటలక్ష్మి, ఆనందబాబు, మంగరాజు, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రికార్డులు సక్రమంగా లేకపోతే సహించేది లేదు

- ఎస్ఐ శివకుమార్



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** వాహనదారులు రికార్డులు సక్రమంగా నిర్వహించకపోతే సహించేది లేదని స్థానికఎస్ఐ శివకుమార్ హెచ్చరించారు. శనివారం స్థానిక సినిమా హాల్ సెంటర్‌లో శనివారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేసి, హెల్మెట్, సీటు బెల్ట్,లైసెన్స్, ఇన్సూరెన్స్, సరైన ధృపత్రాలు లేని వాహనాలకు ఈ చలానా ఫైన్స్ విధించారు. నర్సీపట్నం నుండి ఏలేశ్వరం వైపు వచ్చి పోయే వాహనాలు, వారపు సంత కావడం వల్ల వచ్చిన వాహనాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.

## కాకినాడ పోలీసుల

# 'ఆపరేషన్ చైన్ స్నాచింగ్' సక్సెస్

## అంతర్ జిల్లా దొంగల ముఠా గుట్టురట్టు !













- కటకటాల్లోకి నలుగురు కిలాడీ దొంగలు...
- రూ.58 లక్షల విలువైన సొత్తు స్వాధీనం
- ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ మార్గనిర్దేశంలో చెక్ పెట్టిన క్రైమ్ డిటెక్షన్ టీం

**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

గత మూడేళ్లుగా కాజులూరు, తాళ్లరేవు,కరప మండలాల్లోని మహిళలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న 'చైన్ స్నాచింగ్' ముఠా ఆగడాలకు కాకినాడ పోలీసులు ఎండ్ కార్డ్ వేశారు. అత్యంత చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు, ఏకంగా 29 నేరాలతో సంబంధం ఉన్న నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు రూ.58 లక్షల విలువైన భారీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

**ఎస్పీ వ్యూహం.. సీఐ చైతన్య కృష్ణ కార్యాచరణ!**

జిల్లాలో పెరుగుతున్న దొంగతనాలను అరికట్టడమే లక్ష్యంగా కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ రంగంలోకి దిగారు. ఆయన ఆదేశాలతో ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ మునిస్ పర్యవేక్షణలో, కాకినాడ రూరల్ ఇన్‌స్పెక్టర్ డి.ఎస్.చైతన్య కృష్ణ ఇంచార్జ్‌గా ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి. నేరగాళ్లను పట్టుకోవడంలో 'క్రైమ్ బాస్'గా పేరున్న చైతన్య కృష్ణ, తనబృందంతో కలిసి సాంకేతిక ఆధారాలను విశ్లేషిస్తూ నిందితుల కదలికలపై నిఘా ఉంచారు.

**కోలంక వంతెన వద్ద దొరికిన దొంగలు**

నమ్మకమైన సమాచారం మేరకు గొల్లపాలెం ఎస్సై ఎం.మోహన్ కుమార్, క్రైమ్ డిటెక్షన్ టీం డిసెంబర్ 19 సాయంత్రం కోలంక గ్రామ శివారు గోపిపేట వంతెన వద్ద నిఘా పెట్టారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముల్లాడి విజయ్ కుమార్, పైసింగి రాధాకృష్ణ, ముల్లాడి సతీష్, పరంశెట్టి బుజ్జి వెంకట దుర్గారావులను అదుపులోకి తీసుకుని విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి.

### రికవరీ చేసిన సొత్తు వివరాలు:

**దొంగల నుంచి స్వాధీనం చేసుకున్న సొత్తు చూసి పోలీసులే అశ్చర్యపోయారు:**

- **బంగారం:** 452 గ్రాముల బంగారు ఆభరణాలు (విలువ సుమారు రూ.56 లక్షలు).**వాహనాలు:** చోరీకి గురైన 5 మోటార్ సైకిళ్లు వాటి విలువ రెండు లక్షలు..

**సీజ్ చేసినవి:** నేరాలకు ఉపయోగించిన మరో 2 బైకులు.

**మహిళల పాలిట యమపాశం..**ఈ ముఠా ప్రధానంగా ఒంటరిగా వెళ్లే మహిళలు, వృద్ధులను లక్ష్యంగా చేసుకునేవారు. వారు పవిత్రంగా భావించే మంగళసూత్రాలను, బంగారు గొలుసులను బైకులపై వేగంగా వచ్చి లాక్కెళ్లేవారు. అరెస్టయిన వారిలో విజయ్ కుమార్, రాధాకృష్ణలపై అత్యధికంగా 22 నుంచి 25 కేసులు ఉండటం గమనార్హం. కాకినాడ జిల్లాతో పాటు కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాల్లోనూ వీరు పంజా విసిరారు.

**పోలీసు యంత్రాంగానికి ప్రశంసల జల్లు**

అత్యంత క్లిష్టమైనఈకేసును ఛేదించడంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన రూరల్ సీఐ చైతన్య కృష్ణ,ఎస్సైమోహన్ కుమార్, హెడ్‌కానిస్టేబుల్ నరసింగరావు, కానిస్టేబుల్ గోవిందరాజులు, ఐటీ కోర్ సిబ్బందిని ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. క్షేత్రస్థాయిలో ప్రాణాలకు తెగించి దొంగలను వేటాడిన సిబ్బందికి రివార్డులను ప్రకటించారు.

**"ప్రజల భద్రతే మా ప్రాధాన్యత...**

నేరస్థులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదు" అని ఈ సందర్భంగా శనివారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కాకినాడ జిల్లాఎస్పీ బిందుమాధవ్‌ఐపీఎస్ హెచ్చరించారు.

పాత్రికేయులకు నిందితుల వివరాలతోపాటు, రికవరీ చేసిన సొత్తును డిస్ప్లేలో చూపించి, కొందరు బాధితులతో సంఘటనల గురించి మాట్లాడించి, పోలీసులు కేసులన చేధించడంపై ఆనందాన్నిస్వయంగా వారితోనే తెలియజేసేలా ఏర్పాటు చేశారు. అనంతరం నిందితులను శనివారం కోర్టులో హాజరుపరచగా ..కోర్టు వారికి రిమాండ్ విధించారు.

# తెలుగు జాతి కోసం కూటమిగా ఏకమయ్యాం

- ఈ ప్రాజెక్ట్ ద్వారా 1.2 కోట్ల ప్రజల దాహార్తిని తీరుస్తాం
- ఈ ప్రాజెక్ట్‌కి అమరజీవి పేరు పెట్టడం వెనక చాలా నేపథ్యం ఉంది
- రాష్ట్రానికి మంచి జరగాలనే అన్ని విషయాల్లో తగ్గాను
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**పెరవలి,మేజర్‌న్యూస్ :** అమరజీవి జలధార ఒక కులానికి సంబంధించిన ప్రాజెక్ట్ కాదు..ఇది అందరిదీ 2027 నాటికి ప్రాజెక్ట్ పూర్తి అయ్యే తీరాలి అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 20వ తేదీ శనివారం తూర్పుగోదావరి జిల్లా పెరవలిలో అమరజీవి జలధార" పథకం భూమి పూజ కు వచ్చిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమ ప్రభుత్వ ఉద్దేశాలను వివరించారు. అమరజీవి జలధర పథకం ద్వారా చేపట్టిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఐదు జిల్లాల పరిధిలో 7,910 కోట్లు ఖర్చు చేస్తున్నాం అన్నారు.ఈ ప్రాజెక్టుల ద్వారా వచ్చే 35 ఏళ్లలో 1.21 కోట్ల మంది దాహర్తి తీర్చాలని సంకల్పించాం అన్నారు. ముఖ్యంగా ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో తీర ప్రాంతం వెంబడి నివసించే మత్స్యకార సోదరులకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ఎక్కువ శాతం తీర ప్రాంతాలను కలిపేలా ప్రాజెక్టుకు రూపకల్పన చేశాం అన్నారు. 2027 నాటికి పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం అమరుడైన శ్రీ పొట్టి శ్రీరాములు గారిని సదా స్మరించుకోవాలనే ఉద్దేశంతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు "అమరజీవి జలధార"గా నామకరణం చేశాం అని సభికుల హర్షద్వానాల మధ్య ప్రకటించారు.ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో భూగర్భ జలాలు కలుషితమైపోయాయి అని స్వచ్ఛమైన తాగు నీరు కావాలంటే డబ్బు పోసి కొనుక్కోవాల్సిన దుస్థితి వచ్చింది అన్నారు.మళ్లీ మేము అధికారంలోకి వస్తాం.. మీ అంతు చూస్తాం అని కొంతమంది వైసీపీ నాయకులు బహిరంగంగా బెదిరింపులకు దిగుతున్నారు. పనులు చేస్తే కాంట్రాక్టర్లను జైల్లో పెడతామని బెదిరిస్తున్నారు. వారందరికీ ఒకటే చెబుతున్నాం. మీకు యోగి ఆదిత్యనాథ్ ట్రీట్మెంటే కరెక్ట్ ప్రభుత్వం తలుచుకుంటే బలమైన నక్సలిజమే కకావికలం అయిపోయింది. ఇలా బెదిరింపులకు దిగే కిరాయి రౌడీలకు ప్రభుత్వం బలమైన పొలిటికల్ నిర్ణయం తీసుకుంటే మీ పరిస్థితి ఏంటో ఆలోచించుకోండి అని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు చేయడం చాలాసహజం. ఆ విమర్శలు నిర్మాణాత్మకమైన విమర్శలుగా ఉండాలి అంతే తప్పితే గీతదాటి మాట్లాడతాం అంటే చేతిలో గీతలు మాయమయ్యేలా చేస్తాం అన్నారు.కొంతమంది నాయకులు ఎంత దిగజారి రాజకీయాలు చేస్తున్నారంటే పిఠాపురంలో చిన్న పిల్లల మధ్య సామాజికవర్గాల పేరిట చిచ్చు పెట్టారు. అన్నం తినేవాడు ఎవడైనా ఇలా చేస్తాడా? రాజకీయం చేయడానికి వేరే దారులే లేవా? ఇలాంటి పనులు చేసే వారికి సిగ్గుండాలి. రాష్ట్ర భవిష్యత్తు కోసం నేను తగ్గాను కనుకే పల్లెపండగ 1.0 కార్యక్రమం చేయగలిగాం. 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు వేయగలిగాం. లక్ష ఫామ్ పాండ్లు, 22,500 మినీ గోకులాలు నిర్మించగలిగాం. 10 వేల ఎకరాల ఉద్యానవన పంటలకు చేయూత ఇవ్వగలిగాం. నేను తగ్గి రాష్ట్రాన్ని పెంచాను కనుకే ఈ రోజు ఈ అభివృద్ధి. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 2024లో జల్ జీవన్ మిషన్ గడువు ముగిసేనాటికి ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు ఉపయోగపడాల్సిన వేల కోట్ల నిధులు నిరుపయోగంగా మిగిలిపోయాయి. పథకం గడువు ముగియడంతో ఆ నిధులు మురిగిపోయాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేను ఢిల్లీ వెళ్లి కేంద్రంలో ఉన్న పెద్దలతో చర్చించాం. జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు గడువు పొడిగించేందుకు ఒప్పించాం.ఈ రోజు రాష్ట్రానికి ఇన్ని వేల కోట్లు తీసుకువస్తున్నామంటే దానికి కారణం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంపూర్ణ సహకారంతో, నారా చంద్రబాబు నాయుడు అపార అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లగలుగుతున్నాం అమరజీవి జలధార కార్యక్రమం ద్వారా జరుగుతున్న పనుల్లో కానీ నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా నిర్వహించిన మంత్రి దుర్గేష్‌ను అధికారులను ఆయన అభినందించారు.

# గ్రామాలన్నీ స్వచ్ఛతతో అలరారినప్పుడే స్వచ్ఛ ఆంధ్ర సాధ్యమవుతుంది

**– చిన్నారులకు వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతపై అవగాహన కల్పించడానికి ముస్తాబు కార్నర్లు**
**– రావులపాలెం మండలం ఈతకోటలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు**




**రావులపాలెం, మేజర్ న్యూస్ :** పర్యావరణాన్ని కాపాడుకోవడానికి, పరిశుభ్రతను పాటించడానికి, గ్రామాలన్నీ స్వచ్ఛంగా తయారు కావడానికి, ప్రజారోగ్యం కాపాడడానికి, భావితరాల భవిష్యత్తు కోసం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతినెల మూడో శనివారం జరుపుకుంటున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో పర్యటిస్తూ చెత్తను సేకరించారు. తడి చెత్త, పొడి చెత్త సేకరణ వేరువేరుగా జరుగుతుందా లేదా అనేది గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. చెత్తను గ్రామపంచాయతీ అందించిన చెత్త బుట్టల్లోని వేయాలని కాలువల్లో, డ్రైనేజీల్లో వెయ్యరాదని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ గ్రామపంచాయతీలు ఇంటింటికి రెండు చెత్త డబ్బాలు అందించాయని, వాటిలోనే చెత్తను వేయాలని వాటిని పంచాయతీ వాళ్ళు అవకాశాన్ని బట్టి రెండు రోజులకు ఒకసారి అయినా సేకరించి తీసుకుని వెళ్తారని డంపింగ్ యార్డ్‌లో వేస్తారని అన్నారు. మన ఇంటిని ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుకుంటామో, గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలను కూడా అంతే పరిశుభ్రంగా ఉంచడానికి అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. పరిసరాలు పరిశుభ్రతగా లేకపోతే దోమలు వ్యాపించి వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. అనంతరం ఆయన గ్రామంలోని పాఠశాలలో ఏర్పాటుచేసిన స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. తరగతి గదుల్లో ఏర్పాటు చేసిన ముస్తాబు కార్నర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులతో మాట్లాడుతూ ప్రధానంగా పాఠశాలలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. చిన్నారులు అనారోగ్యానికి గురికాకూడదు అంటే మంచి పరిశుభ్రమైన వాతావరణంలో ఉండాలని అప్పుడే వారికి చదువుకోవడానికి, ఆడుకోవడానికి బాగుంటుందన్నారు. చేతులు, కాళ్ళు కడుగుకుంటూ ఉండి, మంచి బట్టలు వేసుకుని, ఆహారం తీసుకునే ముందు, తీసుకున్న తరువాత టాయిలెట్ కు వెళ్ళి వచ్చిన తర్వాత సబ్బుతో చేతులు కడుగుకోవడం తప్పనిసరన్నారు. విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన పెంచడానికి నేటి నుంచి పాఠశాల తరగతి గదిలో ముస్తాబు కార్నర్ పెడుతున్నారని తెలిపారు. ఎవరైతే పరిశుభ్రంగా ఉన్నారో బాలికలు బాలురు విభాగంలో హైజినిక్ లీడర్ షిప్ ఇస్తారని తెలిపారు. చిన్నారులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన ఏర్పరచాల్సిన అవసరం ఉందని, దీనికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతినెల మూడో శనివారం ఏదో ఒక ప్రాంతానికి వెళ్లి ప్రజల్ని చైతన్యవంతం చేస్తున్నారని అన్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అందరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. విద్యార్థిని విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ వారిచే ప్రతిజ్ఞ చేయించారు.

# పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం




**– పాల్గొన్న ఎంపిడిఓ**

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులకు ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఎ.పి. ఎస్.ఐ.ఆర్.డి. ఆదేశాల మేరకు శనివారం పెద్దాపురం మండల పరిషత్ సమావేశపు హాలు నందు మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు సచివాలయాలలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, వీఆర్వోలకు ఓన్ సోర్స్ రెవెన్యూ (ఓ.ఎస్.ఆర్.) జిపిఎస్ ఇంప్రూవింగ్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ జి.వి.శేఖరరెడ్డి, జి.ఎస్.డబ్ల్యూ.ఎస్. అధికారి వై.శ్రీహరి, మండలంలోని పంచాయతీ సెక్రటరీలు శ్రీనివాస్, బషీర్, రమణ, షావలి, సూర్యనారాయణరెడ్డి, ఫణికుమార్, జానీఖాన్, తేజ, ఈశ్వరరావు, కళావతి, పలువురు సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆలివ్ రిడ్లీ తాబేళ్ళకు స్వాగతం కార్యక్రమంలో 'ఆదిత్య' విద్యార్థినులు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ ఎన్.టి.ఆర్. సముద్ర తీర ప్రాంతంలో కాకినాడ జిల్లా అటవీశాఖ మరియు కోస్ట్‌గార్డ్ సంయుక్తంగా ఆలివ్ రిడ్లీ తాబేళ్లకు స్వాగతం పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ & పి.జి కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అటవీశాఖాధికారి యన్.రామచంద్రరావు మాట్లాడుతూ వేలాది ఆలివ్ రిడ్లీ తాబేళ్లు ప్రతి సంవత్సరం సముద్ర తీర ప్రాంతానికి వచ్చి ఒక్కొక్కటి 1000 నుంచి 1500 వరకు గుడ్లు పెడతాయని, వాటిని పరిరక్షించి పిల్లలను తిరిగి నీటిలో వదిలే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా ఈ రోజు సముద్రతీరంలో పేరుకుని వున్న ప్లాస్టిక్, వాడేసిన సిరంజీలు వంటి వ్యర్థాలను తొలగించి ఆలివ్ రిడ్లీ తాబేళ్ల రాకకోసం సన్నద్ధాలు చేస్తున్నాయని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండర్ కోస్ట్ గార్డ్ సూర్యతేజ మాట్లాడుతూ డ్రైనేజీలు మరియు సముద్రతీర పర్యాటకులు పాడేసిన వ్యర్థాలు సముద్రతీరానికి చేరుకుంటాయని, ప్రతి శనివారం సముద్ర తీర ప్రాంతాంలో పేరుకుని వున్న చెత్తను తొలగిస్తున్నామని తెలిపారు. ఆలివ్ రిడ్లీ తాబేళ్లు తాము సురక్షితంగా గుడ్లు పెట్టడానికి మరియు గుడ్లు సంరక్షించుకోవడానికి అనువైన స్థలంగా సముద్రతీరాన్ని భావిస్తాయి. కాబట్టి వాటి నమ్మకాన్ని నిలబెట్టే తీరుగా ఈ సముద్ర తీరప్రాంతాన్ని శుభ్రం చేసి వాటికి స్వాగతం పలుకుతున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ తమ కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ఆలివ్ రిడ్లీ తాబేళ్లు గుడ్లు పెట్టేందుకు మన సముద్ర తీరాన్ని శుభ్రంగా, సురక్షితంగా మార్చేందుకు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. నెలలో ఒక్క ఆదివారం సముద్ర తీర ప్రాంతంలో పేరుకుని వున్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే కార్యక్రమం కళాశాల జాతీయ సేవా పథకం నిర్వహిస్తుందని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళ డిగ్రీ & పి.జి కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ యన్.సత్యవతి, ఫారెస్ట్ రేంజర్ సి.హెచ్. దీప్తి, ఫారెస్ట్ ఆఫీసర్స్ మహేశ్, వీరభద్రరావు తదితరులు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# క్రికెట్ చిల్డ్రన్స్ కప్ సాధించిన శ్రీప్రకాష్ సినర్జీ క్రికెట్ జట్టు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో స్థానిక రామారావుపేటలో గల శ్రీప్రకాష్ సినర్జి పాఠశాలలో ఉన్న క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న శ్రీప్రకాష్ సినర్జి పాఠశాల విద్యార్థులు కాకినాడలో మూడు రోజుల పాటు సాగిన ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ చిల్డ్రన్స్ కప్ స్కూల్స్ టోర్నమెంటు 2025లో పాల్గొని మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ క్రికెట్ పోటీలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తరుపున 8 స్కూల్స్ జట్టులు పాల్గొన్నప్పటికి తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం కైవసం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని, శ్రీప్రకాష్ సినర్జి పాఠశాల డైరెక్టర్ సిహెచ్.విజయ్‌ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గెలుపొందిన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన క్రికెట్ కోచ్ దుర్గాప్రసాద్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.మూర్తి, పాఠశాల అకడమిక్ కోఆర్డినేటర్ ప్రశాంతి, కల్చరల్ కోఆర్డినేటర్ ఉషా చైతన్య, ఉపాధ్యాయులు విజేతలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## అత్యంత క్లిష్టమైన శాఖలతో ప్రజానీకానికి మేలు చేస్తున్న నాయకులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ : మంత్రి కందుల దుర్గేష్

**– అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అపర భగీరథుడు**
**– ఈ ప్రాజెక్ట్‌కు అమరజీవి అని పేరు పెట్టడం గర్వకారణం మంత్రి కందుల దుర్గేష్**



**పెరవలి, మేజర్ న్యూస్ :** అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అపర భగీరథుడు అని ఈ ప్రాజెక్ట్ కు అమరజీవి అని పేరు పెట్టడం గర్వకారణం అని ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించిన కార్యక్రమం నిడదవోలు నియోజకవర్గం పెరవలిలో ఏర్పాటు చేయడం సంతోషం.. అందుకు అంగీకరించిన డిప్యూటీ సీఎం కు కృతజ్ఞతలు ఇది దశాబ్దాల గోదావరి వాసుల కల అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. డిసెంబర్ 20వ తేదీ శనివారం పెరవలిలో ఏర్పాటు చేసిన శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ ప్రసంగిస్తూ గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పక్కనబెడితే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పట్టాలెక్కించారు అన్నారు. 5 జిల్లాలు, 23 నియోజకవర్గాలు, 68 లక్షల మందికి లబ్ధి చేకూర్చే ప్రాజెక్ట్ ఇది అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ధవళేశ్వరం వద్ద గోదావరి జలాలను శుద్ధి చేసి ఇంటింటికి మంచి నీరు సరఫరా చేస్తాం అని మంత్రి కందుల దుర్గేష్‌అన్నారు. రెండేళ్లలో పూర్తి అయ్యే ఈ ప్రాజెక్ట్‌కు ప్రజలందరూ సహకరించాలి అని మంత్రి కందుల దుర్గేష్ కోరారు. గోదావరి వాసులకు ఇచ్చిన మాటను నెరవేరుస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మంత్రి కందుల దుర్గేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల దాహార్తికి, నీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం చూపించిన కూటమి ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజల తరపున మంత్రి కందుల ధన్యవాదాలు తెలియజేశారు. సభ ఆద్యంతం మంత్రి దుర్గేష్ ప్రసంగం సబికులతో పాటు అతిధులను కూడా ఆకర్షించింది. మంత్రి దుర్గేష్ ప్రసంగిస్తున్న సమయంలో ఆసక్తి గా విన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు, బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన శాసనసభ్యులు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, జనసేన, తెదేపా, బిజెపి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# జెఎన్టీయుకెలో 'ఆపర్చునిటీస్ ఇన్ ఎన్విరాన్‌మెంట్' పై అవగాహన కార్యక్రమం





కాకినాడ, మేజర్ న్యూస్ : జేఎన్టీయూకే, కాకినాడ ఇంజినీరింగ్ కళాశాల యుసిఇకె ప్రిన్సిపల్ ఆఫీస్‌లోని సెమినార్ హాల్‌లో 20.12.2025న స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ఇనిషియేటివ్ లో భాగంగా "ఆపర్చ్యునిటీస్ ఇన్ ఎన్విరాన్‌మెంట్" అనే అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) యూనిట్ల ఆధ్వర్యంలో జేఎన్టీయూకే ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ డాక్టర్ జి.శ్యామ్ కుమార్, ఎన్ఎస్ఎస్ యూనిట్–1 ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.రమణాజి, ఎన్ఎస్ఎస్ యూనిట్–2 ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎమ్.వి.ఎస్.వి.కిరణ్మయి, ఎన్ఎస్ఎస్ యూనిట్–3 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి.వీరలక్ష్మి ల పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్యారీ షుగర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) ఎం.పరమశివం మరియు డిప్యూటీ మేనేజర్ (పర్యావరణ విభాగం) ఎ.వి. సూర్యనారాయణ విచ్చేశారు. ఎం.పరమ శివం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే పర్యావరణ సమస్యలు, పరిశ్రమల నుండి ఉత్పన్నమయ్యే వ్యర్థాలు మరియు వాటి ప్రభావం గురించి వివరంగా చెప్పారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పునర్వినియోగాన్ని ప్రోత్సహించడం చాలా అవసరమని ఆయన సూచించారు. పర్యావరణ సమతుల్యత కాపాడటం కోసం ప్రతి సంస్థ, ప్రతి వ్యక్తి తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎ.వి.సూర్యనారాయణ మాట్లాడుతూ "ప్రతి వ్యక్తి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలి. స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాలను సాధించాలంటే రిడ్యూస్–రియూజ్–రీసైకిల్ సూత్రాలను మన జీవన విధానంలో ముఖ్య భాగాలుగా అమలు చేయాలి. చెట్లు నాటడం, నీటి సంరక్షణ, వ్యర్థాలను తగ్గించడం ప్రతి పౌరుడి బాధ్యత. పర్యావరణాన్ని కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడినట్లే. నేటి విద్యార్థులే రేపటి సమాజాన్ని ముందుకు నడిపించే నాయకులు. కాబట్టి పర్యావరణ హితమైన ఆలోచనలు, అలవాట్లు ఈ దశ నుంచే అలవరచుకోవాలి," అని అన్నారు. అలాగే పరిశ్రమల్లో అమలవుతున్న పర్యావరణ పరిరక్షణ చర్యలు, గ్రీన్ టెక్నాలజీస్, కార్బన్ ఫుట్‌ప్రింట్ తగ్గించాల్సిన అవసరం గురించి కూడా ఆయన వివరించారు. యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు మాట్లాడుతూ "విద్య అంటే కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానం మాత్రమే కాదు, సమాజం పట్ల బాధ్యత కూడా అవసరం. పరిశుభ్రత, ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణలు దేశ భవిష్యత్తుకు ఎంతో కీలకం. విద్యార్థులు సామాజిక బాధ్యతతో ముందుకు వస్తే సమాజంలో సానుకూల మార్పు తప్పకుండా వస్తుంది," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వస్తువు కొనేముందు పరిశీలించండి

**– తూనికలు కొలతలు శాఖ ఇన్‌స్పెక్టర్ బాలాజి**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** దుకాణాలు, షాపింగ్ మాల్స్ తదితర ప్రదేశాలలో ఒక వస్తువు కొనేముందు దానిని పూర్తిగా పరిశీలించాలని, పెద్దాపురం తూనికలు, కొలతలు, శాఖ ఇన్‌స్పెక్టర్ బాలాజి తెలిపారు. శనివారం జాతీయ వినియోగదారుల వారోత్సవాలు పురస్కరించుకుని, పెద్దాపురం రైతు బజార్ నందు రైతు బజార్ ఎస్టేట్ మేనేజర్ తుమ్మల వెంకట్ ఆధ్వర్యంలో తూనికలు, కొలతలు, శాఖ ఇన్‌స్పెక్టర్ బాలాజి వినియోగదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

తూనికలు, కొలతలలో జరిగే అవకతవకలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన వివరించారు. అనంతరం భళ్ళమూడి సూర్యనారాయణమూర్తి, కె.సుధాకర్, సిహెచ్.వి.చౌదరి, పి.సత్యనారా యణ, వి.శ్యామల, కె.వి.వి.లక్ష్మీ, తదితరులు వినియోగదారులకు అవగాహన నిర్వహించి, తూనికలు, కొలతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ట్రేడర్స్‌కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుబజార్ గుమస్తా యాళ్ళ వాసు, రైతు బజార్ వ్యాపారులు, పాల్గొన్నారు.

# మానసిక ప్రశాంతతకు ధ్యాన సాధనే మార్గము

**– బ్రహ్మకుమారి స్వరూప**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో కాకినాడ బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. "ప్రపంచ శాంతి సాధనకై ధ్యానం " అనే నేపథ్యంతో ఐక్యరాజ్యసమితి సాధారణ అసెంబ్లీ ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించాలనే నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆదిత్య డిగ్రీ కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేత్ర బృందానికి ధ్యాన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ మానసిక, శారీరక సామర్థ్యాన్ని పెంచి గొప్ప వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి యోగాను మించిన సాధన మరొకటి లేదని అన్నారు. లక్ష్యసాధనకు, మానసిక స్థిరత్వానికి ధ్యానము బాగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బ్రహ్మకుమారి,రాజయోగ ట్రైనర్ బి కే స్వరూప మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి "ధ్యానము" తన దినచర్యలో భాగం కావాలని అన్నారు. ఏక భావ ప్రవాహ రూప జ్ఞానమే ధ్యానము అని యోగ సూత్రాన్ని తెలిపారు. మనస్సుకు అన్ని వృత్తుల నుండి, కోరికల నుండి భావాల నుండి, చెలింప చేసే విషయాల నుండి విముక్తి కలిగించడమే ధ్యానము అని అన్నారు. ధ్యానం యొక్క లక్ష్యము తనను తాను తెలుసుకోవడమేనని తెలిపారు. తదుపరి కళాశాల అధ్యాపకులతో అంతర్ మౌన ధ్యాన అభ్యాసము చేపించారు. మానసిక ప్రశాంతతకు



ధ్యాన సాధనే మార్గము అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించి, ధ్యానదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టీ తేజేశ్వరరావు, డి అశ్విని మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# వసతి గృహాలలో 'ముస్తాబు'

**ప్రత్యేక కార్నర్ ఏర్పాటు–పరిశుభ్రత పాటించే పిల్లలకు ప్రోత్సాహకం**





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ వసతి గృహాలలో పిల్లలకు పరిశుభ్రత అలవాట్లు నేర్పించేందుకు ప్రభుత్వం ముస్తాబు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, పెద్దాపురం ఎ.ఎస్‌డబ్ల్యూ.ఓ. వై.వాణి, ఎబిసి డబ్ల్యూఓ రామకృష్ణలు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ విద్యార్థులలో వ్యక్తిగత శుభ్రత, మంచి అలవాట్లు, ఆత్మ విశ్వాసం, క్రమశిక్షణ పెంచే లక్ష్యంతో ప్రభుత్వ వసతి గృహాలలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, దీనివలన ఒక్క విద్యార్థి సైతం శుభ్రత లోపం వలన అనారోగ్యం బారిన పడకూడదనే లక్ష్యంతో దీనిని అమలు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. దీనిలో భాగంగా శనివారం పెద్దాపురం డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ వసతి గృహాలలో ముస్తాబు కార్యక్రమాన్ని వారు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా వసతి గృహాల వెల్ఫేర్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్రలో పాల్గొన్న ఎంపిడిఓ




**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ పాల్గొని, మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని అలాగే ఇంటి ఆవరణలోను, కార్యాలయాల పరిధి లోను, చుట్టుప్రక్కలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆయన తెలిపారు. దీనికి ముందుగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ జి.శేఖరరెడ్డి, జి.ఎస్.డబ్ల్యూ.ఎస్. అధికారి వై.శ్రీహరి, కార్యాలయ సిబ్బంది సుధాకర్, రోజా, రాజు, లీల, పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతి ఒక్కరి బాధ్యత



**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్క విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పర్యావరణ మార్పులపై అవగాహన కలిగి ఉంటే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సాధ్యమవుతుందని అడ్డతీగల ఎంపీడీవో కుమార్ అన్నారు. శనివారం అడ్డతీగలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు గొంతువానిపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులతో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి నెల మూడో శనివారం విధిగా నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకం తగ్గించుకోవాలని బజారుకెళ్ళి ఏ సామాన్లు కొన్నా గుడ్డ సంచులు లేదా నార సంచులను వాడాలని,పెరుగుతున్న కాలుష్యం నియంత్రించేందుకు మొక్కలను పెంచాలని సూచించారు. విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై నైపుణ్య పోటీలు నిర్వహించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణర్యాలీనిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అమరజీవి జలధార ప్రాజెక్టు త్యాగం నుండి సంక్షేమానికి సాగే శాశ్వత ప్రవాహం

- మంత్రి కందుల దుర్గేష్
- అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు శంకుస్థాపన అద్భుత ఘట్టమన్న మంత్రి దుర్గేష్



**పెరవలి, మేజర్ న్యూస్ :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా రూ.3050 కోట్ల జల జీవన్ మిషన్ నిధులతో చేపట్టబోయే అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు శంకుస్థాపన ఒక అద్భుత ఘట్టమని, ఇది ఉభయ గోదావరి జిల్లా వాసుల దశాబ్దాల కల అని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. డిసెంబర్ 20వ తేదీ శనివారం నిడదవోలు నియోజకవర్గం పెరవలిలో ఏర్పాటు చేసిన అమరజీవి జలధార ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో కలిసి మంత్రి కందుల దుర్గేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా డిప్యూటీ సీఎంతో కలిసి మంత్రి దుర్గేష్ ప్రాజెక్టు వివరాలు తెలిపే ఫోటోగ్యాలరీని, అజ్జరం గ్రామంలో ఇత్తడి, కాంస్యంతో చేసిన వస్తువులతో కూడిన స్టాల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇత్తడి పరిశ్రమకు పేర్గాంచిన అజ్జరం గ్రామానికి చెందిన నాయకులు ఇత్తడి ప్రతిమను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మంత్రి దుర్గేష్, టీడీపీ ఇంచార్జి బూరుగుపల్లి శేషారావు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా బహుమతిగా అందించారు. అనంతరం మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా ధవళేశ్వరం వద్ద అత్యాధునిక సాంకేతికతతో కూడిన వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను నిర్మించి గ్రావిటీ ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా గోదావరి జలాలు శుద్ధి చేసి పైప్ లైన్ల ద్వారా ఇంటింటికి తాగునీరు అందించనున్నామన్నారు. నిడదవోలు నియోజకవర్గంతో పాటు తూర్పు, పశ్చిమ గోదావరి, కాకినాడ, ఏలూరు, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ తదితర 5 జిల్లాల్లోని 23 నియోజకవర్గాలు, 66 మండలాల్లోని 67.82 లక్షల మంది ప్రజలకు ఇంటింటికీ త్రాగునీరు సరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు. గోదావరి డెల్టా ప్రాంతంలో భూగర్భ జలాలు ఉప్పునీరుగా మారడం, కలుషితం కావడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టేందుకు, తమ పక్కనే గోదావరి కాలువ, నది ప్రవహిస్తున్నప్పటికీ గుక్కెడు గోదావరి నీళ్లు దొరకడం కష్టంగా ఉన్న సమయంలో ట్యాంకర్లు, భూగర్భజలాలపై ఆధారపడటానికి పరిష్కారం చూపుతూ ఎన్నాళ్లుగానో ఇక్కడి ప్రజలు కోరుకున్న గోదావరి నీళ్లను మంచి నీళ్లుగా అందించేందుకు ఈ కార్యక్రమం బీజం వేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రాజెక్ట్ ను సకాలంలో పూర్తి చేసి శాశ్వత పరిష్కారం చూపుతుందని హామీ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి నిడదవోలు నియోజకవర్గం పెరవలిని వేదిక చేసుకున్నందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మంత్రి దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది ఆనందదాయక సందర్భం అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఉమ్మడి గోదావరి జిల్లాల ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చే అమరజీవి జలధార ప్రాజెక్టు త్యాగం నుండి సంక్షేమానికి సాగే శాశ్వత ప్రవాహమన్నారు. తాగునీటి భద్రత అనేది సంక్షేమ పథకం కాదు ప్రజల జీవన హక్కు అని పేర్కొన్నారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి తన ప్రాణాన్ని త్యాగం చేసి ఆంధ్రప్రదేశ్ అవతరణకు నాంది పలికిన అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు పేరును పెట్టడం హర్షణీయమన్నారు. ఆయన త్యాగం కేవలం విగ్రహాలకు, జయంతి, వర్ధంతులకు మాత్రమే పరిమితం కాకుండా ఆయన స్ఫూర్తిని ప్రజల నిత్య జీవితంలో, ప్రతీ గ్రామంలో, ప్రతీ ఇంట్లో నీటిగా ప్రవహించాలన్నది రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లోతైన ఆలోచనకు నిదర్శనమన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ తదితర అత్యంత క్లిష్టమైన శాఖలతో ప్రజానీకానికి మేలు చేస్తున్న సుప్రసిద్ధ నాయకులు, మార్గదర్శకులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని మంత్రి కందుల దుర్గేష్ అభివర్ణించారు. అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అపర భగీరథుడు అని అన్నారు. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పక్కనబెడితే కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరిపి, ఏషియన్ బ్యాంకుతో చర్చించి మళ్లీ ప్రాజెక్టును పట్టాలెక్కించిన నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

# దాహార్తిని తీర్చే దిశగా చారిత్రాత్మక అడుగు

# రూ.3,050 కోట్లతో 'అమరజీవి జలధార'

- జల జీవన్ మిషన్ ప్రాజెక్టులతో ఇంటింటికీ శుద్ధి చేసిన గోదావరి జలాలు
- రెండేళ్లలో పనులు పూర్తి చేయడమే లక్ష్యం
: ఇంచార్జి కలెక్టర్ వై. మేఘా స్వరూప్
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనలో ఘనంగా శంకుస్థాపన



**పెరవలి,మేజర్‌న్యూస్ :** ఉమ్మడి గోదావరి జిల్లాల ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తూ, త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. శనివారం పెరవలిలో నిర్వహించిన 'అమరజీవి జలధార' ప్రాజెక్ట్ శంకుస్థాపన కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా ఇంచార్జి కలెక్టర్ / జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ పాల్గొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా జిల్లా యంత్రాంగం తరఫున ఆయనకు ఘన స్వాగతం పలికారు. –ఆరోగ్యమే మహాభాగ్యం

– ఆధునిక సాంకేతికతతో త్రాగునీరు ఈ సందర్భంగా మేఘా స్వరూప్ మాట్లాడుతూ, రూ.3,050 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టులు ప్రజల ఆరోగ్యం పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిగి ఉన్న దూరదృష్టికి నిదర్శనమన్నారు.

– ప్రధాన లక్ష్యం : గోదావరి జలాలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శుద్ధి చేసి, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రతి ఇంటికీ సురక్షితమైన నీటిని అందించడం.

–పరిష్కారం : డెల్టా మరియు తీర ప్రాంతాల్లో భూగర్భ జలాలు కలుషితమై, ఉప్పునీటి సమస్యతో ప్రజలు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలకు ఈ ప్రాజెక్ట్ ముగింపు పలుకుతుంది.

–గడువు: జల్ జీవన్ మిషన్ నిధులతో రెండు దశల్లో, రాబోయే రెండేళ్లలో పనులు పూర్తి చేసేలా కట్టుదిట్టమైన ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

–ప్రజాప్రతినిధుల సమక్షంలో వైభవంగా కార్యక్రమం

ఈ చారిత్రాత్మక ఘట్టానికి సహకరించిన ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి ప్రభుత్వానికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి భూపతి శ్రీనివాస వర్మ, మంత్రి పార్థసారథి, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుతో పాటు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు మరియు ఉన్నతాధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, హరి ప్రసాద్, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, అయితాబత్తుల ఆనంద్ రావు, నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, బొలిశెట్టి శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పితాని సత్యనారాయణ తదితరులు అధికార యంత్రాంగం నుంచి ప్రిన్సిపల్ సెక్రటరీ శశి భూషణ్, పంచాయతీ రాజ్ కమిషనర్ ఎం. కృష్ణ తేజా, కలెక్టర్లు వెట్రి సెల్వి, నాగరాణి, ఎస్పీ నరసింహ కిషోర్ మరియు జనసైనికులు, వీరమహిళలు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

## ప్రభుత్వాసుపత్రి నందు స్వచ్ఛాంధ్ర కార్యక్రమం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి నందు శనివారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఆర్.ఉమ మహేశ్వరి సూచనల మేరకు వైద్యులు డా.పి.రాజ్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముందుగా స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. డా. పి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతీ ఒక్కరూ కొంత సమయం కేటాయించాలని, తద్వారా పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే విధంగా కట్టుబడి ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ సిస్టర్ రమాదేవి, ఫార్మసిస్ట్ కమలకుమారి, పద్మజ, శానిటేషన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో పల్స్ పోలియోపై అవగాహన



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగిలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ సుష్మ ఆధ్వర్యంలో పల్స్ పోలియో పై ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఆర్ అండ్ బిగెస్ట్ హౌస్, ఎంపీడీఓ ఆఫీస్ మీదుగా అల్లూరి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. 516 ఇ జాతీయ రహదారి రోడ్ అల్లూరి జంక్షన్‌లో మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుష్మా మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలని, పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలిద్దామని, నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించాలని, పోలియో రహిత భారత్ – మన లక్ష్యమని, చిన్నారుల భవిష్యత్తు మనందరి బాధ్యతని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సిబ్బంది పద్మావతి,చీడిపల్లి ప్రసాద్, శ్రీధర్,అప్పలనర్స, లక్ష్మణ్, దేవి, రామారావు. నాగేశ్వరరెడ్డి, సత్యనారాయణ, అప్పలరాజు, అర్జున్‌లు, ముర్రం రాజుబాబు, అధికారి సత్యనారాయణ, చింతల నానీబాబు, లక్ష్మయ్య, గోపి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ వాత్సవ్ ఆశయాలు కొనసాగిద్దాం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ సమర్థక్ మంచ్ జాతీయ అధ్యక్షులు పురుషోత్తం నారాయణ శ్రీ వాత్సవ్ అకాల మరణానికి చింతిస్తూ చిన్న సుబ్బారావు అధ్యక్షతన శనివారం సంతాప సభ జరిగింది. స్థానిక 43వ వార్డులో ఉన్న ట్రెజరీ కాలనీలో నీ బిజెపి శక్తి కేంద్రంలో సమర్థక్ మంచ్‌సభ్యులు ప్రసంగిస్తూ శ్రీ వాత్సవ్ ఆశయాలకు అంకితమై పనిచేయాలన్నారు. దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ రాజ్యం కొనసాగాలన్నదే ఆయన ఆశయమని 8 సంవత్సరాల క్రితం సమర్థక్ మంచ్ ను స్థాపించి 22 రాష్ట్రాల్లో వ్యాపింప చేశారని గుర్తు చేసుకున్నారు. బిజెపి తరపున పోటీ చేసే అభ్యర్థుల విజయానికి పనిచేయాలన్నదే తమ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యమని ప్రస్తావించారు. తమ సంస్థ సభ్యులు ఎవ్వరూ పోటీలో ఉండరని భాజాపా అభ్యర్థుల విజయానికే కృషి చేయడం తమ ఆశయమన్నారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సమర్థక్ మంచ్ సీనియర్స్ విభాగ జాతీయ అధ్యక్షులు చిన్న సుబ్బారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెండెం శ్రీదేవి, ధర్మ విభాగ అధ్యక్షులు దివి శ్రీనివాస్, స్పోక్స్ మెన్ కృష్ణమోహన్ ప్రసంగించారు. కార్యక్రమంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు తొలుత శ్రీ వాత్సవ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయన సేవలను అందరూ విస్మరించుకున్నారు.

# పర్యావరణ పరిరక్షణను ఆర్థికాభివృద్ధికి అనుసంధానించాలి



**- స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్, ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పిలుపు**

**కాకినాడ,మేజర్న్యూస్ :** పర్యావరణాన్ని కాపాడడమే కాకుండా, దానిలో దాగి ఉన్నఅవకాశాలను వినియోగించుకొనిఆర్థికాభివృద్ధికి అనుసంధానించాల్సిన అవసరం ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర (%ూూూ%) కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే అవగాహన కార్యక్రమంలో భాగంగా, డిసెంబర్ నెల థీమ్ "పర్యావరణ పరిరక్షణలో అవకాశాలు" అంశంపై శనివారం కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పాల్గొనగా, విశిష్ట అతిథులుగా జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనిషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్మార్ట్ సిటీ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సేంద్రియ ఎరువుల స్టాళ్లు, ఇకో టీ స్టాల్ ను అతిథులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్ మాట్లాడుతూ.. ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే చెత్తను వనరులుగా మార్చి సంపద సృష్టించే మార్గాలను అన్వేషించాలని యువతకు పిలుపునిచ్చారు. ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనిషా మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, ఇంటి వద్దే తడి చెత్త-పొడి చెత్త వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ.. దాదాపు 25 సంవత్సరాల క్రితమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర భావనకు పునాది వేశారని గుర్తు చేశారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల ద్వారా శ్రమదానంతో దేశానికి స్వచ్ఛత దిశగా మార్గనిర్దేశం చేసిన విజనరీ నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడని కొనియాడారు. "పర్యావరణంలో అవకాశాలు" అనే అంశంలో భాగంగా వ్యర్థాలను వనరులుగా మార్చుతూ స్వయం ఉపాధి, వాణిజ్య అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రీసైక్లింగ్, కంపోస్ట్ తయారీ, సేంద్రియ వ్యవసాయం, సౌరశక్తి వంటి పునరుత్పాదక శక్తి రంగాల్లో యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్ సేంద్రియ ఎరువుల విక్రయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా రూ.200 చెల్లించి సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు వద్ద నుంచి 10 సేంద్రియ ఎరువుల ప్యాకెట్లను కొనుగోలు చేశారు. సమావేశానికి హాజరైన మహిళలు కూడా ఉత్సాహంగా సేంద్రియ ఎరువులను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, ఎస్.ఈ.పి వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డా. పృథ్వీ చరణ్, టిపిఆర్ఓ శైలజ, మున్సిపల్ కార్పొరేషన్ సెక్రటరీ జి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో అటల్ మహోత్సవం

**- వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు ముమ్మర ఏర్పాట్లు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి స్మృత్యర్థం కాకినాడ నగరం ముస్తాబవుతోంది. 'మోడీ -వాజ్‌పేయి సుపరిపాలన యాత్ర'లో భాగంగా ఆదివారం నిర్వహించనున్న వాజ్‌పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమ ఏర్పాట్లను కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు శనివారం స్వయంగా పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో ఏర్పాట్ల పరిశీలన నగరంలోని కీలకమైన మూడు లైట్ల జంక్షన్ వద్ద ఏర్పాటు చేస్తున్న ఈ విగ్రహ ప్రాంగణాన్ని ఎమ్మెల్యే సందర్శించి, పనుల పురోగతిని సమీక్షించారు. విగ్రహావిష్కరణ కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, అది దేశానికి వాజ్‌పేయి అందించిన సుపరిపాలన ఫలాలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

ఈ పర్యటనలో ఎమ్మెల్యేకు బీజేపీ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ యెనిమిరెడ్డి మలకొండయ్య, సీనియర్ నాయకులు పైడా కృష్ణమోహన్‌లు స్వాగతం పలికారు. భద్రతాపరమైన చర్యలు, ప్రోటోకాల్ మరియు వేదిక నిర్వహణపై కార్పొరేషన్ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణతో ఎమ్మెల్యే చర్చించారు. అధికార యంత్రాంగం మరియు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి, ఈ కార్యక్రమాన్ని చారిత్రాత్మక విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. "భారత రాజకీయాల్లో ధ్రువతారగా వెలిగిన వాజ్‌పేయి విగ్రహాన్ని కాకినాడ నడిబొడ్డున ప్రతిష్టించడం గర్వకారణం. ఇది భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది." అని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు మున్సిపల్ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడి వర్కర్లకు 183 స్మార్ట్ ఫోన్లు అందజేసిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** అంగన్వాడి వర్కర్లకు స్మార్ట్ ఫోన్లు ఇవ్వడం ద్వారా మెరుగైన పనితీరు ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో రామచంద్రపురం, కె.గంగవరం మండలాల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి వర్కర్లకు 183 స్మార్ట్ 5జి ఫోన్లు మంత్రి సుభాష్ చేతుల మీదగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అంగన్వాడి వర్కర్ లబ్ధిదారుల డేటాను ప్రభుత్వం అందజేసిన స్మార్ట్ ఫోన్ ద్వారా రియల్ టైం మానిటరింగ్ గా వినియోగిస్తూ అంగన్వాడీ సేవలను ప్రజలకు మరింత చేరువగాఅందించాలనే ఉద్దేశంతో స్మార్ట్ ఫోన్‌లు ఏర్పాటు చేసారన్నారు. అంగన్వాడీలువారిపనులనిమిత్తం ఉపయోగించి ప్రజలకు, లబ్ధిదారులకు అంగన్వాడీ ద్వారా వచ్చే లబ్ధిని మరింత దగ్గరగా చేరవేసేందుకు ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ వి.వరహాలక్ష్మి, సూపర్వైజర్స్ కే.నాగమణి, పార్వతి, అంగన్వాడీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజమే లక్ష్యం

**- లక్ష్మీపురం పిహెచ్‌సిల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** దేశ భవిష్యత్తును అంధకారం చేసే పోలియో మహమ్మారిని తరిమికొట్టాలని, పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, లక్ష్మీపురం వైద్యాధికారులు డా. మురళీకృష్ణ, డా. ప్రసన్నలక్ష్మి పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజల్లో చైతన్యం నింపేందుకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ, ఆదివారం (నేడు) నిర్వహించ తలపెట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 0 నుండి 5 ఏళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. "పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు రెండు చుక్కలే రక్ష" అని, ఏ ఒక్క బిడ్డ కూడా ఈ కార్యక్రమం నుండి విస్మరించబడకూడదని వారు నొక్కి చెప్పారు. ర్యాలీ పొడవునా సిబ్బంది "నేడే పల్స్ పోలియో.. మరువకండి", "అంగవైకల్యం లేని సమాజాన్ని నిర్మిద్దాం" అంటూ నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు. ర్యాలీ అనంతరం పీహెచ్‌సీ ప్రాంగణంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో కలిసి అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చూడటమే తమ తొలి ప్రాధాన్యతని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వీ, ఎంఎల్‌హెచ్‌పీలు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు మరియు పీహెచ్‌సీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన వాతావరణంలో చదువులు సాగాలి





**- రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ శిరీషదేవి**

**రంపచోడవరం,మేజర్న్యూస్:** విద్యార్థులు ఆరోగ్యకరమైన వాతావరణంలో చదువుకోవాలని ముస్తాబు కార్యక్రమంలో పాల్గొన్న రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఎమ్మెల్యే శిరీష దేవి పేర్కొన్నారు. రంపచోడవరం మండలం ఇర్లపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయురాలు సేవా రాజేశ్వరి అధ్యక్షతన 'ముస్తాబు' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి వ్యక్తిగతంగా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అప్పుడు మానసికంగా, ఆధ్యాత్మికంగా, సాంఘీకంగా దృడంగా ఉండటానికి వీలుంటుందన్నారు. దానికి గాను ప్రతీరోజు వ్యాయామం చేయాలని సూచించారు. ఎక్కువ అనారోగ్యలకు కారణం శుభ్రత లేకపోవడమే అన్నారు. ముందుగా ప్రతీ విద్యార్థి మంచి వాతావరణంలో ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రత ఎంత ముఖ్యమో, వ్యక్తిగత, మానసిక శుభ్రత అంతే ముఖ్యమన్నారు. దానికోసం చేతులు శుభ్రం చేసుకోవటం ఎలాగో ఆమె స్వయంగా చూపించి విద్యార్థులకు నేర్పించారు. మనము ఎలా ఉన్నాము అనేది అద్దంలో మన ముఖాన్ని చూసుకున్నట్లే మన మనసు మంచిగా ఉండేలా నిత్యం సరిచేసుకోవాల్సిన ఆవశ్యకత మనపై ఉందన్నారు. అలాగే పాఠశాల లోని వంటశాలను, పరిసరాలను పరిశీలించి, పరిశుభ్రంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ముస్తాబు అనే కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ప్రతీ పాఠశాలలో, వసతి గృహాల్లో పటిష్టంగా అమలు చేయాలని కోరారు. పదోతరగతి పరీక్షలు సమీపిస్తున్నందున ప్రత్యేకశ్రద్ధ పెట్టి ఉత్తీర్ణత శాతం పెంచాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంతమోహన్, నియోజకవర్గం ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా చెల్లన్నదొర, సీనియర్ నాయకులు చవలం బాపిరాజు, సీతపల్లి దేవస్థానం బాపనమ్మ తల్లి గుడి చైర్మన్ బాపన్నదొర, సభ్యులు సిద్దా వెంకన్నదొర, కారం సింహాచలం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోసు నాగన్న దొర, గణపతి, గ్రామ కమిటి అధ్యక్షులు మేరా సాహెబ్, జిసిడిఓ దూడ శాంతిమతి, పిఎంఆర్‌సి ఎటిఓ బి.చిన్నిబాబు, సిఎంఓ బి.మంగిరెడ్డి, ఎటిడబ్ల్యుఓ జల్లి సంభుడు పాల్గొన్నారు.

# వెంకన్న సన్నిధిలో రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారిని శనివారం శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం ఏపీ బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ అనంతకుమారి దంపతులు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి అర్చకులు సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేష వస్త్రములతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

# ఏజెన్సీలో మైనింగ్ అక్రమాలను అరికట్టండి



– ఎస్టీ కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : గ్రామ బహిష్కరణ కేసును నిర్లక్ష్యం చేసిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని, బాధితులపై, ఆదివాసీ నాయకులపై దాడి చేయించిన రంపచోడవరం ఎమ్మార్వో, మైనింగ్ ఏడి పాడేరుపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేసారు. శనివారం నాడు రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్ లో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను ఆదివాసి సమస్యలపై ఫిర్యాదు చేయడం జరిగింది. నరసాపురం, ఓజు బంద నల్లరాయి క్వారీల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీటిపై ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదని ఆయన తెలియజేశారు. నరసాపురం మెటల్ క్వారీ వలన నష్టపోతున్నామని దిరసనపల్లి గ్రామానికి చెందిన బల్లెం గంగాభవానీ రంపచోడవరం ఐటీడీఏలో ఫిర్యాదు చేయగా, మైనింగ్ మాఫియా గ్రామస్తులను రెచ్చగొట్టి, గంగాభవానీ కుటుంబాన్ని గత నెల 19వ తేదీ నాడు గ్రామం నుంచి వెలి వేయటం జరిగిందని దీనిపై పోలీసు అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా, ఐటీడీఏ గ్రీవెన్స్ లో పలుమార్లు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయడం లేదని సంబంధిత పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదు చేయడం జరిగింది. అదేవిధంగా గత నెల 24వ తేదీన విచారణ పేరుతో దిరిసనపల్లి గ్రామానికి వెళ్లిన మైనింగ్ ఏడి పాడేరు, రంపచోడవరం ఎమ్మార్వో గ్రామస్తులను ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టి బాధితులపైన, వారికి అండగా నిలిచిన ఆదివాసీ నాయకులపై కక్ష పూరితంగా దాడి చేయించారని దానిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పలుమార్లు గ్రీవెన్స్ లో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పట్టించుకోవట్లేదని, తక్షణమే దీనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కొయ్యూరు మండలం బకులూరు పంచాయతీ పరిధిలో రంగురాళ్ల క్వారీ ప్రారంభించబోతున్నట్లు తెలుసుకున్న ఆదివాసీలు గ్రామసభ పెట్టి వ్యతిరేకించడం జరిగిందని అయినప్పటికీ అధికారులు, మైనింగ్ నిర్వాహకులు ప్రజలను, వారికి అండగా నిలుస్తున్న ప్రజాప్రతినిధుల్ని భయభ్రాంతులకు గురిచేసి మైనింగ్ నిర్వహించాలని చూస్తున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది. ఆధారాలతో కూడిన ఏదైనా ఫిర్యాదు చేస్తే వాటిని కేసులు పెట్టకుండా నిర్లక్ష్యం చేయడమే కాకుండా, ఆదివాసులపై తప్పుడు కేసులు పెడుతున్నారని రంపచోడవరం ఎస్సై పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది.

ఏజెన్సీలో మైనింగ్ మాఫియా పెట్రేగిపోతుందని మైనింగ్ కార్యకలాపాల వలన పర్యావరణ కాలుష్యం జరుగుతుందని, అడవులు అంతరించిపోతున్నాయని, ప్రజల ఆస్తులు ధ్వంసం అవుతున్నాయని, పంట పొలాలు నాశనం అవుతున్నాయని, నివాస గృహాలు దెబ్బతింటున్నాయని, ప్రజా ఆరోగ్యానికి ముప్పు ఉందని, కావున ప్రజలకు హాని చేసేటటువంటి మైనింగ్ లను నిలుపుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మైనింగ్ మాఫియా నుండి తమకు ముప్పు ఉన్నప్పటికీ ప్రజల సంరక్షణ ఆదివాసి చట్టాల పరిరక్షణ లక్ష్యంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ పోరాటం చేస్తుందని ఈ పోరాటంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# వైయస్సార్సీపీ పార్టీకి గుడ్ బై చెప్పిన ముఖ్య నాయకులు



గోపాలపురం, మేజర్ న్యూస్ : వైయస్సార్ పార్టీకి గుడ్ బై చెప్పిన ముఖ్య నాయకులు శనివారం గ్రామ కమిటీ అధ్యక్షులు వింత అమర ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50 మంది రాజీనామా చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ శాప్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, వైస్ ఎంపీపీ బాలిన వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు వారా సంగీత, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు వింత అమర ప్రసాద్ రెడ్డి, సచివాలయం కన్వీనర్ ముద్దాన మురళి, సుమారు 50 మంది నాయకులు రాజీనామా చేసినట్లు తెలిపారు.

# ముంపు బాధితులకు సక్రమంగా ప్యాకేజీ అందించాలి



రంపచోడవరం, మేజర్ న్యూస్ : పోలవరం ప్రాజెక్ట్ ముంపు బాధితులకు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం బాధితుల అర్హతలను బట్టి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ యస్. బొజ్జిరెడ్డి సూచించారు. శుక్రవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశం హాలులో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు, అక్రమ క్వారీలు నిర్మూలన, అర్హులైన గిరిజన తెగల వారికి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు, గ్రామాలలో పీసా గ్రామ సభల ద్వారా తీర్మానాలు చేయుటకు ఎస్టీ కమిషన్ చైర్మన్ యస్. బొజ్జిరెడ్డి, ఎస్టీ కమిషన్ మెంబర్ గొర్లె సునీత, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, ఎల్ ఎం సి స్పెషల్ కలెక్టర్ సరళ వందనం, 11 మండలాల తహసిల్దారులు, ఎస్డిసి, పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ చైర్మన్ యస్.బొజ్జిరెడ్డి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన దేవీపట్నం మండలంలో 44 గ్రామాల బాధితులకు ఆర్ అండ్ ఆర్ కాలనీలు గిరిజనులకు, గిరిజనేత్ర కు ఎక్కడెక్కడ ఏర్పాటు చేసింది అదేవిధంగా అర్హులైన ముంపు బాధితులందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారి అర్హతలను బట్టి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని ఆయన అన్నారు. ముంపు బాధితులకు 18 సంవత్సరాల ప్యాకేజీ వారి అర్హతలను బట్టి ప్యాకేజీ మంజూరు చేయాలని ఆయన అన్నారు. గిరిజనులకు ల్యాండ్ టు ల్యాండ్ ఎన్ని ఎకరాలు ఏర్పాటు చేసింది ఎక్కడ ఎక్కడ ఏర్పాటు చేసింది ఆయన ఆరా తీశారు. పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన బాధితుల ఆర్ అండ్ ఆర్ కాలనీలలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈ ముంపునకు గురైన ఇంకా ఎన్ని ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏర్పాటు చేయవలసి ఉన్నది ఇంకా గిరిజనులకు ల్యాండ్ టు ల్యాండ్ ఎన్ని ఎకరాలు కావలసి ఉన్నది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలో బినామీల అక్రమ క్వా రీలు నిర్మూలించాలని ఆయన అన్నారు. ఒక్కొక్క మండలంలో ఎన్ని ఇసుక ర్యాంపులు ఉన్నది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలో వివిధ గిరిజన తెగలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారి అర్హతను బట్టి పూర్తిస్థాయిలో పరిశీలించి ఎటువంటి ఇబ్బంది లేకుండా కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీ 11 మండలాల్లో ఆయా గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొనుటకు పీసా గ్రామసభలు పక్కాగా నిర్వహించాలని ఆయన అన్నారు. వివిధ ఆర్ అండ్ ఆర్ కాలనీలకు సంబంధించిన గిరిజనులు మాట్లాడుతూ ప్రతి ఆర్ అండ్ ఆర్ కాలనీలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సమావేశం దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ స్పందించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్. వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి. కనకరాజు, తహసిల్దార్లు సిహెచ్.శ్రీనివాసరావు, దొరయ్య, కరక సత్యనారాయణ, వేణుగోపాల్, ఎ.సత్యనారాయణ, డిప్యూటీ తహసిల్దార్లు శ్రీధర్, త్రిమూర్తులు, రవీంద్రబాబు పాల్గొన్నారు.

## సేవా భావం చాటుకున్న సూర్యోదయ సేవా సమితి



అన్నవరం/తుని, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా తుని ముసలి వాళ్లకు అండగా సూర్యోదయ హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ తుని మండలం వి.కొత్తూరు గ్రామానికి చెందిన గండి గంగయ్య (86) రక్తహీనత తో బాధపడుతుంటే రక్తం దొరకక రెండు రోజుల నుంచి ఇబ్బంది పడుతుంటే సూర్యోదయ సంస్థకు తెలియజేశారు. వెంటనే సూర్యోదయ సభ్యులు స్పందించి అనారోగ్యంతో బాధపడుతున్న ఆ ముసలయ్యకు ఎబి+ రక్తం ఏర్పాటు అయ్యేలా చూసి అతని జీవితంలో వెలుగును నింపారు. దానికి వాళ్ళ కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. రక్తాన్ని కర్మాగారాలు తయారు చేసే పదార్థం కాదు ఒక మంచి మనసున్న మనిషి దానం చేసే ప్రాణ బిందువు అని తెలియజేసి సూర్యోదయ సంస్థకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# ప్రణాళిక ప్రకారం ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టాలి



కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లాలోని నీటి వనరులకు సంబంధించి పంచాయతీ, రెవిన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ కార్పొరేషన్, పబ్లిక్ హెల్త్ పరిధిలోని కాలువలు, చెరువులు, డ్రైన్లపై ఉన్న ఆక్రమణలను గుర్తించి ప్రణాళిక ప్రకారం తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులు ఆదేశించారు. శనివారం కాకినాడ కలెక్టరేట్ లో జేసీ అపూర్వ భరత్.. ట్రైనీ కలెక్టర్ మానీషాతో కలిసి వాచ్ డాగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని వాటర్ బాడీలకు సంబంధించిన ఆక్రమణల వివరాలు రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్ కార్పొరేషన్, ఇరిగేషన్, డ్రైన్స్ శాఖల అధికారులతో జేసీ చర్చించారు. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. జిల్లాలోని నీటి వనరులను బలోపేతం చేసే చర్యల్లో భాగంగా కాలువలు, చెరువులు, డ్రైన్స్ లపై ఉన్న ఆక్రమణలను తొలగించాలన్నారు. రెవిన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, పంచాయతీ, ఇరిగేషన్ అధికారులు జిల్లాలోని వాటర్ బాడీస్ పైన ఉన్న ఆక్రమణలను గుర్తించాలన్నారు. గుర్తించిన ఆక్రమణలను ప్రణాళిక ప్రకారం తొలగించేందుకు ప్రతినెల లక్ష్యం నిర్దేశించుకుని పని చేయాలన్నారు. ఇందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జేసీ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కాలువల చెరువులు డ్రైనేజీలలో నీటి ప్రవాహానికి అడ్డు తగిలే తూటు, గుర్రపు డెక్కను ఇతర చెత్త తొలగింపుకు పరిష్కార మార్గాలపై అధికారులు దృష్టి పెట్టాలని జేసీ అధికారులకు సూచించారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లి బాబు, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, ఇరిగేషన్ ఎస్ఈ కె.గోపినాథ్, పీసీబీ ఈఈ ఎం.శంకరరావు, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, డ్రైన్స్ ఈఈ కిషోర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరుకు పంచాయతీతో పాటు రెవెన్యూలోను వాటా కావాలి



శంఖవరం, మేజర్ న్యూస్ : శంఖవరం మండలం కొంతంగి పంచాయితీలో శనివారం గ్రామసభని నిర్వహించారు. ఉప సర్పంచ్ మరిపిరెడ్డి శివలక్ష్మి మంగారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పంచాయితీ కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ 600 జనాభా ఉన్న గ్రామాలను పంచాయితీగా చేసేందుకు ప్రభుత్వము నుండి ఉత్తర్వులు వెలువడ్డాయని తెలిపారు. కొంతంగి పంచాయతీ నుండి కొత్తూరు గ్రామం పంచాయితీగా ఏర్పాటు కాబోతున్నదని కొత్తూరు గ్రామస్తులు తమ అభ్యంతరాలను తెలపాలని కోరారు. దీనిపై కొత్తూరు గ్రామస్తులు స్పందిస్తూ కొత్తూరు గ్రామ పంచాయితీగా చేసేందుకు మాకు ఎటువంటి అభ్యంతరాలు లేవని, రెవెన్యూలోను మాకు వాటా కావాలని కోరుతూ ఆ విధంగా తీర్మానం చేయాలని పట్టుబడుతున్నారు. దీనిపై కొంతంగి గ్రామ పెద్దలు కొత్తూరును పంచాయితీగా చేసేందుకు మాకు అభ్యంతరాలు లేవని రెవెన్యూలోను వాటా కోరడం తమకు నచ్చడం లేదని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.